VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 04-02-2024 సంపుటి : 06 సంచిక : 147 పేజీలు : 8 వెల : రూ 3-00

# నేను అర్జునిడిని అయితే..మీరంతా కృష్ణులే





**మంచి పనులు కొనసాగించేందుకు యుద్ధం చేద్దాం**
**మీ గుండెల్లో నిలిచిన వ్యక్తిగా నన్ను ఆశీర్వదించండి**
**మనపార్టీని మరోమారు గెలిపించుకుంటేనే భవిష్యత్**
**ఎల్లో మీడియా నుంచి..తోడేళ్లతో పోరాడుతున్నా**
**దెందులూరు సిద్ధం సభలో సీఎం జగన్ పిలుపు**



ఏలూరు,ఫిబ్రవరి 3( విభారె) : ఎన్నికల రణ క్షేత్రంలో మీది కృష్ణుడి పాత్ర అయితే.. నాది అర్జునుడి పాత్ర అని దెందులూరు సిద్ధం సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక నాయకుడిని ప్రజలు నమ్మారంటే.. ఆ ప్రేమ ఎలా ఉంటుందో అనేందుకు ఇదే నిదర్శనం అని పేర్కొన్నారాయన. శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఎన్నికల శంఖారావం సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు మీరంతా సిద్ధమేనా?. ఇంటింటి చరితను.. పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు.. మన పార్టీని మరోసారి గెలిపించుకునేందుకు మరోసారి మీరంతా సిద్ధమేనా? అని సీఎం జగన్ ప్రశ్నించారు. పేదల భవిష్యత్తులను, పేదల్ని కాటేసే యెల్లో వైరస్ మీద.. కనిపిస్తున్న కరోనా లాంటి ఆ దుష్టచతుష్టయంపై సంగ్రామానికి ప్రతీ ఒక్కరూ సిద్ధమేనా? అని సీఎం జగన్ ప్రశ్నించారు. రామాయణం, మహాభారతంలో ఉన్న విలన్లు చంద్రబాబు అండ్ కో రూపంలో ఉన్నారు. ఓ చంద్రబాబు రూపేణా, ఓ ఈనాడు రూపేణా, ఓ ఆంధ్ర జ్యోతి రూపేణా, ఓ టీవీ5 రూపేణా, ఓ దత్తపుత్రుడి రూపేణా, ఇతర పార్టీల్లో ఉన్న చంద్రబాబు కోవర్టులు.. ఇంత మంది తోడేళ్లందరూ కూడా ఏకమై మీ జగన్ చుట్టూ బాణాలు పట్టుకొని రెడీగా ఉన్నారు. వాళ్లు.. ఆ తోడేళ్ల మంద వైపు నుంచి చూస్తే ఈ సీన్ చూస్తుంటే జగన్ ఒంటరి వాళ్లలా కనిపిస్తాడు. కానీ, నిజం ఏంటంటే.. ఇక్కడ జగన్ ఏనాడూ ఒంటరి కాదు. ఇన్ని లక్షల హృదయాల్లో కోట్ల మంది హృదయాల్లో మీ జగన్ మీ గుండెల్లో మీరు స్థానం ఇచ్చి మీ ఇంటి బిడ్డగా మీ జగన్ మీ గుండెల్లో ఉండటం.. ఇదీ నిజం. వారికి ఉన్న సైన్యం వారి పొత్తులు అయితే.. వారి యెల్లో పత్రికలైతే.. వారి యెల్లో టీవీలు అయితే.. నాకున్న తోడు, నా ధైర్యం, నా బలం.. పైనున్న దేవుడు.. ఈ ప్రజలు అని సీఎం జగన్ భావోద్వేగంగా పేర్కొన్నారు. నా కుటుంబ సైన్యమంతా ఇక్కడ కనిపిస్తోందని సీఎం జగన్ పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల రణ క్షేత్రంలో కృష్ణావతారంలో కృష్ణుడి పాత్ర పోషిస్తూ మీరూ, అర్జునుడిని నేను, చేసిన మంచినంతా అస్త్రాలుగా మల్చుకుని కౌరవ సైన్యం మీద యుద్ధం చేద్దామంటూ పిలుపు ఇచ్చారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు మీకోసం ఏం చేశాడు? ఏనాడైనా ఒక్క రూపాయి అయినా వేశాడా? అని దెందులూరు సిద్ధం వేదిక నుంచి ప్రతిపక్ష నేతను సీఎం వైఎస్ జగన్ నిలదీశారు. 'నా మాటలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఒక్కరితో పంచుకోవాలి. మీ గ్రామాల్లో ఇళ్లకు వెళ్లినప్పుడు ఆ ఇంట్లో అడగండి.. 1995లో సీఎం అయిన చంద్రబాబు.. 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు.. 3 సార్లు సీఎం అయిన చంద్రబాబు.. మీ ఇంటికి గానీ, మీ ఊరికి గానీ, మీ సామాజికవర్గానికి గానీ, మీ కుటుంబ భవిష్యత్ కు గానీ ఏం చేశాడు అని అడగండి. అదే పేద కుటుంబాన్ని అడగండి. గత 10 ఏళ్లుగా వారి బ్యాంకు అకౌంటు వివరాలను వారినే చూడమని చెప్పి అడగండి. చంద్రబాబు 5 సంవత్సరాలు, మీ బిడ్డ జగన్ పాలనలో 5 సంవత్సరాలు.. బ్యాంకు అకౌంటు వివరాల్లో అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో ఎంత డబ్బులు పడిందో అడగండి. చంద్రబాబు పాలనలో పేద కుటుంబానికి బ్యాంకు అకౌంటుకు ఇచ్చింది ఎంత అని అడగండి. వారిని నిలబెట్టేలా అందించిన స్కీములు చంద్రబాబు హయాంలో ఏమున్నాయి అని అడగండి. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు మీ ఇష్టం ఏ గ్రామమైనా తీసుకోండి. ఏ పట్టణాన్ని తీసుకున్నా ఆ గ్రామానికి వెళ్లి నాలుగు అడుగులు వేస్తే గతంలో లేనిది, మన గ్రామంలోనే ఈరోజు కనిపించేది విలేజ్ సెక్రటేరియట్. ఒక వార్డు సెక్రటేరియట్ కనిపిస్తుంది. ఎవరు పెట్టారంటే.. మీ జగన్. మన వైఎస్సార్ సీపీ పార్టీ. ప్రతి గ్రామ సచివాలయంలో, ప్రతి వార్డు సచివాలయంలో కనీసం అంటే 540 రకాల సేవలు అందిస్తూ, అందులో దాదాపు 10 మంది మన పిల్లలే అక్కడే ఉద్యోగాలు చేస్తూ కనిపిస్తారు.





# భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న



**స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని మోడీ**
**అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని**
**దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత**
**అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపుతిప్పిన సారథి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3( విభారె) : రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అడ్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.'అడ్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంట ర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని



తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు.

# కాకినాడ లోక్‌సభ బరిలో పవన్ కళ్యాణ్

**పార్లమెంట్‌కు వెళతారని చర్చ**
**ఏపి రాజకీయాల్లో చర్చగా మారిన విషయం**

కాకినాడ,ఫిబ్రవరి 3(( విభారె) : ఎపిలో రాజకీయ సమీకరణాలపై ఊహాగానాలు రోజుకోవార్త ప్రచారం సాగుతోంది. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు పొలిటికల్ సర్కిల్‌లో తెగ వైరల్ అవుతోంది. ఆయన ఎంపీగా పోటీ చేయబోతున్నారని పుకార్లు షికారు చేస్తున్నాయి. కాకినాడ స్థానం నుంచి పవన్ కల్యాణ్ లోక్‌సబ బరిలో ఉంటారని అంటున్నారు. అంతే కాదు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే పొత్తుల్లో భాగంగా బీజేపీ ఆయనకు మంత్రి పదవి కూడా ఆఫర్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి బరిలో నిలవాలని టీడీపీ, జనసేన ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాయి. రెండు పార్టీల అధినేతల ఇప్పటి వరకు పలు మార్లు సమావేశాలు కూడా అయ్యారు. అయితే సీట్ల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. దీనిపై క్లారిటీ వస్తే ఒకే వేదికపై ఈ విషయాన్ని ప్రకటించబోతున్నారు. చాలా ఊహాగానాలు ఉన్నాయి. మిగతా నాయకుల సంగతి పక్కన పెడితే.. పవన్ కల్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే వార్త అందర్నీ తెగ ఉత్కంఠకు గురిచేస్తోంది. ఈ క్రమంలో చాలా నియోజకవర్గాలు తెరపైకి వచ్చాయి. పిఠాపురం అని ఒకసారి, తిరుపతి అని మరోసారి గాజువాక, భీమవరం అని ఇలా రకరకాల ఊహాగానాలు సాగుతూనే ఉన్నాయి. ఇవేవి కాదని ఆయన ఇప్పుడు ఎంపీగా వెళ్లబోతున్నారనే వార్త ఇప్పుడు తాజాగా ట్రెండ్ అవుతోంది.

# కాంగ్రెస్ ఎప్పుడో చచ్చిపోయింది

**దానిని వైసిపి ఎప్పుడో ఆక్రమించేసింది**
**హిందూపురంలో మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు**

హిందూపురం,ఫిబ్రవరి 3(( విభారె) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ చచ్చిపోయిందని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. రఘువీరా రెడ్డి, షర్మిల, కె.వి.పి. రామచంద్రరావు, గిడుగు రుద్రరాజులు నలుగురే పని చేస్తున్నారని, ఐదో వ్యక్తి ఉంటే వదిలించుకునేందుకు కృషి చేస్తానంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మంత్ర పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శ్రీ సత్యసాయి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మలతో కలిసి హిందూపురం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. 38 వార్డులకు గాను 7 చోట్ల జరిగిన సభల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సిద్ధం కావాలంటూ పోస్టర్లను విడుదల చేసి ప్రజలకు దిశానిర్దేశర చేశారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కుమ్మక్కయినా వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గాలికొదిలేయాల్సిందేనన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఆయన సోదరి షర్మిల, సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఆయన సోదరి షర్మిల విమర్శలు గుప్పిస్తున్నారు. వైసీపీ ఏర్పాటుకు, జగన్ అరెస్టుకు, రాష్ట్రం విడిపోవడానికి చంద్రబాబే కారణమన్నారు. షర్మిలబాబు ఉచ్చులో పడిపోయారని, షర్మిలను రాజకీయంగా శత్రువుగా భావిస్తున్నారని, ఆమెను తెరపైకి తీసుకురావడానికి చంద్రబాబే కారణమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిన పార్టీ అని, ఆ నలుగురు ఆ పార్టీకి పాతుకుపోతున్నారు.

# మరింత పటిష్టంగా భారత నావికా దళం

**ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం**
**లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్**




విశాఖపట్నం,ఫిబ్రవరి3( విభారె) : భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు.

# నా కోసం రెండు ఓట్లు వేయండి

**లేకుంటే చంద్రముఖి లేచి లేస్తుంది**
**అప్పుడు ఇంటింటికి తిరిగి మీ రక్తం పీలుస్తుంది**
**దెందులూరు సభలో బాబును చంద్రముఖితో పోల్చిన జగన్**

ఏలూరు,ఫిబ్రవరి 3( విభారె) చంద్రబాబును చంద్రముఖితో పోలుస్తూ దెందులూరు సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగించారు. 57 నెలల్లో మీ బిడ్డ మీ మంచి కోసం 124 సార్లు బటన్ నొక్కాడు. ఈ మంచి ఇలాగే జరగాలంటే.. నా కోసం రెండు బటన్‌లు నొక్కండి. ఒకటి ఎమ్మెల్యే ఎన్నికల కోసం.. రెండోది పార్లమెంట్ ఎన్నికల కోసం. లేకుంటే.. గత ఎన్నికల్లో ఓటుతో మీరు పెట్టెలో బంధించిన చంద్రముఖి మళ్లీ నిద్రలేస్తుంది. సైకిల్ ఎక్కి టీ గ్లాస్ పట్టుకుని పేదల రక్తం తాగేందుకు 'లక లక' అంటూ ప్రతీ ఇంటింటికి వస్తుంది. అబద్దాలతో, మోసాలతో ఓ డ్రాక్యులా మాదిరి తలుపు తట్టి ప్రజల రక్తం తాగుతుంది. 2024 ఎన్నికల్లో జగనన్నకు ఓటేస్తే.. ఆ చంద్రముఖి బెడద ఇక మీకు శాశ్వతంగా ఉండదు. చందగ్రహణాలు ఉండవని సిఎం జగన్ అన్నారు. చంద్రబాబు అండ్ కోపై యుద్దానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా?. గత పదిహేనేళ్లుగా ఈ యుద్ధం నాకు అలవాటే. నాతో నడుస్తున్న మీకు అలవాటై ఉంటుంది. చంద్రబాబుకి చెప్పుకోవడానికి ఏమీ లేదు. చంద్రబాబుకు ఇప్పుడు ఎన్టీఆర్ గుర్తొచ్చారు. ఎన్నికలు ఎప్పుడొస్తే.. అప్పుడే ఎన్టీఆర్ గుర్తొస్తాడు. రా కదలి రా అంటూ ప్రజలను కాదు.. పార్టీలను పిలుస్తున్నాడు. ప్యాకేజీ కోసం రమ్మని దత్తపుత్రుడిని, మరో పార్టీలో ఉన్న వదినమ్మను రా కదలి రా అని పిలుస్తున్నారు. సైకిల్‌ను తొక్కడానికి ఇద్దరినీ.. రమ్మంటున్నాడు. బాబుకి, దత్తపుత్రుడికి, వదినమ్మకు సంబంధం ఏంటి?. చంద్రబాబు అండ్ కో నాన్‌రెసిడెంట్ ఆంధ్రాస్. ప్రజలతో పని పడినప్పుడే వీళ్లకు రాష్ట్రం గుర్తుకు వస్తుంది.


# సంపాదకీయం

ఆదివారం 04-02-2024

## రాజకీయాల్లో రాణించిన నటులు అరుదు !

సినీపరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి..అధికారం చేపట్టి, ప్రజల్లో ప్రభావం చూపిన వారు చాలా తక్కువ మందే ఉన్నారు. తమిళనాట ఎంజి రామచంద్రన్ ఇలా ప్రజల మనిషిగా నిలబడ్డారు. తరవాత జయలలిత కూడా అదేకోవలో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. చిత్రపరిశ్రమ నుంచే వచ్చిన కరుణానిధి కూడా తమిళ నాట ప్రభావం చూపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు కూడా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిరంజీవి కూడా ప్రజాప్రస్థానం పెట్టి తరవాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడాయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా జనసేనతో ఎపిలో దూసుకుపోతున్నారు. అయితే ప్రజల్లో విపరీతమైన ప్రభావం చూపగలిగిన వారు చాలా తక్కువమందే ఉన్నారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావడ మనేది కొత్తేమీ కాదు. ఎందుకంటే సినిమాలకు, రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక మంది నటులు రాజకీయరంగ ప్రవేశం చేసి, ప్రజాసేవ చేశారు. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వెండితెరను ఏలిన చాలామంది కథానాయకులు, తర్వాతి కాలంలో రాజకీయాల్లో నాయకు లుగా ఓ వెలుగు వెలిగారు. వారిలో కొందరు సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్తే, మరి కొందరు ఇతర పార్టీలలో చేరి రాణించారు. మన దేశంలో అత్యధికంగా తమిళనాడు రాజకీయాల్లోనే సినీ తారల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొత్త పార్టీ ప్రకటించ డంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. అన్నాదొరై, ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి, నుంచి కమల్ హాసన్, విజయ్ వరకూ.. రాజకీయాల్లోకి వచ్చిన తమిళ నటులు కొందరే తమ ప్రభావం చూపారు. కంజీవరం నటరాజన్ అన్నాదురై.. స్వతంత్ర భారత దేశంలో కొన్ని తమిళ సినిమాల్లో హీరోగా నటించ డంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్‌గా కూడా వర్క్ చేశారు. పెరియార్ ఇ.వి.రామస్వామికి అనుయాయిగా పేరున్న ఆయన, ద్రవిడ కళగం పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ప్రత్యేక ద్రవిడ రాష్ట్ర ఉద్యమానికి, రాజకీయాలకు సినిమాలని వాడుకున్నారు. అయితే పెరియార్‌తో తలెత్తిన అభిప్రాయభేదాల కారణంగా బయటకి వచ్చి, 1949లో 'ద్రవిడ మున్నేట్ర కళగం' (డిఎంకె) పార్టీని స్థాపించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అన్నాదొరై చరిత్రకెక్కారు. నడిగర్ తిలకం' శివాజీ గణేశన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. డీఎంకే పార్టీలో చేరిన శివాజీ.. అప్పట్లో తిరుపతి ఆలయాన్ని సందర్శించడంపై విమర్శలు రావడంతో బయటకు వచ్చి, తమిళ నేషనల్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ హయాంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1988-1989 కాలంలో సొంతంగా తమిళగ మున్నేట్ర మున్నాని అనే రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళ సినీ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తి మరుదూర్ గోపాలన్ రామచంద్రన్. 1953 వరకు కాంగ్రెస్‌లో ఉన్న ఎంజీఆర్, అన్నాదొరై స్ఫూర్తితో డీఎంకేలో చేరారు. అయితే కరుణానిధి డీఎంకే నాయకత్వ బాధ్యతలు చేపట్టి సీఎం అయిన తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంజీఆర్‌ను బహిష్కరించారు. ఆ తర్వాత అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం ఎఐడిఎంకె పార్టీని స్థాపించారు. 1977 - 1987 మధ్య కాలంలో రెండుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా చేసి, మరణించే వరకు ఆ పదవిలో ఉన్నారు. మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఎంజీఆర్ సతీమణి జానకి రామచంద్రన్ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎంజిఆర్ మరణం తరవాత సిఎం అయ్యారు. తరవాత ఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పురట్చి తలైవి జయలలిత తమిళ రాజకీయాల్లో పెను సంచలనమనే చెప్పాలి. అన్నాడీఎంకే కు ఏకైక నాయకురాలిగా ఎదిగారు. 1991 - 2016 మధ్య కాలంలో జయలలిత ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొన్నేళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన కెప్టెన్ విజయ్ కాంత్, 2005లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించారు. 2011 నుంచి 2016 వరకు ప్రతిపక్ష నేతగా కూడా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు కానీ, తన పార్టీని అధికారం లోకి తీసుకురాలేకపోయారు. విజయకాంత్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. సీనియర్ నటుడు శరత్ కుమార్ సైతం రాజకీయాల్లో ప్రవేశించారు. 2007లో తమిళనాడులో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి అనే సొంత పార్టీని స్థాపించాడు. రాజకీయవేత్త కె. కామరాజ్ విలువలను పాటిస్తామని ప్రకటించుకున్నాడు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న విశ్వ నటుడు కమల్ హాసన్.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. సీనియర్ నటి ఖుష్బు గత 14 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాల్లో ఉన్నారు. 2010లో డీఎంకేలో పార్టీలో చేరి, నాలుగేళ్లలోనే కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు. ఆ తర్వాత 2020లో బీజేపీలో చేరి, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దూం మొహియుద్దీన్




-నేడు ఆయన జయంతి

ముఖ్దూం మొహియుద్దీన్ 1908 ఫిబ్రవరి 4న మెదక్, హైదరాబాద్ స్టేట్‌లో ఆయన జన్మించారు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్‌లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం. హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిపూతలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ. నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు. 1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు. 1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు .

## తహసీల్దార్ హత్యకేసులో ముందడుగు : సీపీ రవిశంకర్



అమరావతి : ఏపీలోని విశాఖపట్నంలో తహసీల్దార్‌రమణయ్య హత్య కేసులో పోలీసులు ముందడుగు వేశారు. ఈ మేరకు నిందితుడిని గుర్తించామని విశాఖ సీపీ రవిశంకర్ అయ్యన్నార్‌మీడియాకు వెల్లడించారు. కేసును దర్యాప్తు చేసేందుకు, నిందితుడిని పట్టుకునేందుకు ఇద్దరు ఏసీపీలను నియమించామని పేర్కొన్నారు. నిందితుడు ఎయిర్‌పోర్టు వైపు వెళ్లినట్లు గుర్తించామని, బహుశా విమానం కూడా ఎక్కినట్లు తెలిసిందని వివరించారు.నిందితుడి కోసం అన్ని ప్రాంతాల్లో గాలిస్తున్నామని సీపీ తెలిపారు. త్వరలో నిందితుడని పట్టుకుంటామని, రియల్ ఎస్టేట్ , భూవివాదాలే హత్యకు కారణం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రోజే ఆయన ఇంట్లోనే దుండగులు చంపేశారు. చినగదిలి రూరల్ తహసీల్దార్‌గా ఉన్న సనపల రమణయ్య ఎన్నికల నేపథ్యంలో ఇటీవల విజయనగరం జిల్లాలోని బంటుపల్లికి బదిలీ అయ్యారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన కొమ్మాదిలోని తన ఇంటికి చేరుకున్నారు.రాత్రి 10.15 గంటల సమయంలో ఫోన్ రావడంతో కిందకు వచ్చి అపార్ట్‌మెంట్ గేట్ వద్ద ఓ వ్యక్తిని కలిసినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదైంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో దుండగుడు తనతో తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో రమణయ్య తలపై దాడిచేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. గమనించిన స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 3 గంటలకు ఆయన మృతి చెందారు.

## బీఆర్‌ఎస్‌కు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రాజీనామా

వరంగల్ : వరంగల్ జిల్లా స్టే?షన్‌ఘనపూర్ బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజీనామా లేఖను పంపించారు. బీఆర్‌ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి చేస్తున్న రాజీనామాను ఆమోదించాలని కోరారు. త్వరలో ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో డిప్యూటీ సీఎంగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు.



## శివసేన నేతపై కాల్పులను సమర్థించుకున్న బీజేపీ ఎమ్మెల్యే.. సీఎం షిండేపై విమర్శలు



ముంబై: మహారాష్ట్రలోని థానేలో శివసేన షిండే వర్గం నేత మహేష్ గైక్వాడ్‌పై గన్‌తో కాల్పులు జరిపిన బీజేపీ ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్ తన చర్యను సమర్థించుకున్నారు. భూవివాదం నేపథ్యంలో జరిగిన ఈ సంఘటనపై తాను పశ్చాత్తాపం చెందడం లేదని మీడియాతో అన్నారు. పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ఎదుట తన కొడుకును కొట్టారని ఆయన ఆరోపించారు. అందుకే ఆత్మరక్షణ కోసం శివసేన నేత మహేష్ గైక్వాడ్‌పై కాల్పులు జరిపినట్లు చెప్పారు. 'అవును, నేనే ఆయనపై కాల్పులు జరిపా. నాకేమీ పశ్చాత్తాపం లేదు. పోలీస్ స్టేషన్ లోపల పోలీసుల ఎదుటే నా కొడుకు కొడుతుంటే, నేనేం చేస్తా' అని ఒక న్యూస్ ఛానెల్‌తో అన్నారు.కాగా, సీఎం ఏక్‌నాథ్ షిండేపై కూడా బీజేపీ ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్ మండిపడ్డారు. మహారాష్ట్రలో నేరస్తుల రాజ్యాన్ని సృష్టించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 'షిండే సాహెబ్ ఉద్ధవ్ (ఠాక్రే) సాహెబ్‌కి ద్రోహం చేశాడు. ఆయన బీజేపీకి కూడా ద్రోహం చేస్తాడు. ఆయన నాకు కోట్లాది రూపాయలు బాకీ ఉన్నాడు. మహారాష్ట్రను బాగా నిర్వహించాలంటే షిండే రాజీనామా చేయాలి. దేవేంద్ర ఫడ్నవీస్ (ఉప ముఖ్యమంత్రి), ప్రధాని నరేంద్ర మోదీకి ఇది నా వినయపూర్వక విన్నపం' అని అన్నారు.మరోవైపు సీఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే పైనా బీజేపీ ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్ ఆరోపణలు చేశారు. నియోజకవర్గంలో తాను చేసిన పనుల క్రెడిట్ కొట్టేసేందుకు శ్రీకాంత్ షిండే పేరుతో బోర్డులు పెట్టారని ఆరోపించారు. 'ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా ఉంటే మహారాష్ట్రలో నేరగాళ్లు మాత్రమే పుడతారు. ఈ రోజు నాలాంటి మంచి వ్యక్తిని క్రిమినల్‌గా మార్చారు' అని మీడియాతో అన్నారు. కాగా, పోలీస్ స్టేషన్‌లో శివసేన నేతలపై గణ్‌పత్ గైక్వాడ్ కాల్పులు జరిపిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మేడారంలో స్పెషల్ ఎట్రాక్షన్ గా మ్యూజియం

వరంగల్, ఫిబ్రవరి 3, ఆదివాసీల జీవన విధానమే వేరుగా ఉంటుంది. ఆధునిక సమాజానికి దూరంగా అడవుల్లో, కొండల్లో జీవించే వీరంతా దాదాపుగా స్థానికంగా అడవుల్లో లభించే వాటితోనే తమకు కావాల్సిన వస్తువులు తయారు చేసుకుంటారు. ముఖ్యంగా వీరు వినియోగించే పనిముట్లు అన్ని అడవి నుంచి వచ్చినవే ఉంటాయి. మట్టిపాత్రల్లో వంట చేసుకోవడం, కర్ర బొంగుల్లో ఆహార పదార్థాలు నిల్వ ఉంచుకోవడం, గడ్డితో పేనిత తాళ్లనే వినియోగంచడం ఇలా చెప్పుకుంటే ఒకటా, రెండా వందల కొద్దీ వస్తువులు ఉంటాయి. కాలక్రమంలో వారి నుంచీ ఈ వస్తువులు మాయమవుతున్నాయి. ప్రతి పల్లెకు, గూడేలకు సైతం ఆధునిక పద్దతులు విస్తరించడంతో చాలా మంది మైదాన ప్రాంతంలో వాడే వస్తువులనే వినియోగిస్తున్నారు. కాలగర్భంలో కలిసిపోతున్న ఈ అరుదైన వస్తువులన్నీ సేకరించి తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరలో అద్భుతమైన మ్యూజియం ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఈ అరుదైన వస్తువులను కన్ను ఆర్పకుండా చూస్తున్నారు.ఆదివాసి గిరిజనుల జీవనశైలి, వారు వాడిన వస్తువులతో మేడారంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం ముచ్చటగొలుపుతోంది. ఈ మ్యూజియం గిరిజనుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. వందల ఏళ్ల క్రితం ఆదివాసీలు వాడిన వస్తువులు, ధరించిన దుస్తులను ఇక్కడ చూడొచ్చు. మేడారం జాతర ప్రాంతంలో 5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 2018లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశారు.ఆదివాసి గిరిజన మ్యూజియం. గిరిజనుల జీవనం శైలిని ప్రతిబింబించేలా ఈ మ్యూజియం రూపొందించడం విశేషం.ప్రధాన ధ్వారం నుంచి లోపలకి వెళ్లగానే ఆదివాసీల ఆరాధ్యుడు కొమరం భీం విగ్రహం కనిపిస్తుంది. ఆ తర్వా వనదేవతలైన సమ్మక్క, సారక్క జాతర విశేషాలతో కూడిన ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఇంకొంచెం ముందుకు వెళ్లగానే ఆదివాసి గిరిజనుల వందల సంవత్సరాల క్రితం వాడిన వస్తువులు దర్శనమిస్తాయి. వేట కోసం వాడిన విల్లంబులు, బాణాలు, బరిసెలు ఇతర వేట వస్తువులు మనకు కనిపిస్తాయి. మరోవైపు పండుగ వేళల్లో ధరించే వేషధారణ సంబంధించిన దుస్తులు, డోలు వాయిద్యాలు సైతం మ్యూజియంలో భద్రపరిచారు. అడవిలో దొరికే వివిధ రకాల చెట్లు వాటి వేర్లను సైతం సందర్శకుల కోసం మ్యూజియంలో ఉంచారు. అంతేకాకుండా గిరిజనులు అలంకరణలో ఉపయోగించే చేతి కడియాలు, వడ్డానం కాళ్ళ కడియాలు, తదితర అలంకరణ వస్తువులు ఇక్కడ కనువిందు చేస్తాయి.ఇక మ్యూజియంలోని మొదటి అంతస్తులో పూర్తిగా ఫోటో గ్యాలరీ కోసం ఏర్పాటు చేశారు. గిరిజనుల జీవన శైలికి సంబంధించిన గిరిజనులు వంట చేసుకోవడం, అడవికి వెళ్లడం, పశువులను తీసుకువెళ్లడం, వేట తదితర ఫోటోలు కనిపిస్తాయి. మరోవైపు మేడారం జాతరకు సంబంధించిన వన దేవతల ఫోటోలు గద్దెల వద్ద భక్తుల సందడి తోపాటు ఎడ్లబండ్లపై వచ్చే భక్తుల ఫోటోలు, శివశక్తుల పూనకాలు ఏర్పాటు చేశారు. 1980 కి ముందు ఫోటోలు సైతం కనిపిస్తాయి. అంతేకాకుండా ఈ మ్యూజియంలో గిరిజనుల జీవనశైలి మేడారం సమ్మక్క సారలమ్మలకు సంబంధించిన చరిత్ర ఆడియో, వీడియో రూపంలో వినిపించడానికి సైతం ఏర్పాటు చేశారు.

# జనసేన గూటికి చంద్రశేఖర్...

విజయవాడ, ఫిబ్రవరి 3, ఏపీలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. జంపింగ్ లు ఊపందుకుంటున్నాయి. నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును వెతుక్కుంటూ వివిధ పార్టీల్లో చేరుతున్నారు. తాజాగా భారత రాష్ట్ర సమితి ఏపీ శాఖ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో కెసిఆర్ ఓటమి చవిచూడడం.. జాతీయ పార్టీ విస్తరణ అంశం పక్కకు వెళ్లడం.. బిఆర్ఎస్ తెలంగాణకే పరిమితం కావడం వంటివి చంద్రశేఖర్ పార్టీ మారేందుకు కారణమని తెలుస్తోంది. ఇప్పటికే మాజీమంత్రి రావెల కిషోర్ బాబు వైసీపీలో చేరారు. దీంతో తోట చంద్రశేఖర్ సీరియస్ గా ఆలోచిస్తున్నారు.తెలంగాణలో కేసీఆర్ ఓటమితో భారత రాష్ట్ర సమితి విస్తరణ మరుగున పడిపోయింది. కెసిఆర్ పిలుపుమేరకు తోట చంద్రశేఖర్ జనసేనను వీడి బిఆర్ఎస్ లో చేరారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఏదో ఒకచోట పోటీ చేయాలని భావించారు. కానీ తెలంగాణలో కేసీఆర్ కు ఓటమి ఎదురు కావడంతో ఏపీలో ఆ పార్టీ విస్తరణకు అవకాశం లేకుండా పోయింది. వాస్తవానికి చంద్రశేఖర్ కు చిరంజీవి కుటుంబంతో సన్నిహిత సంబంధం ఉంది. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుండి చంద్రశేఖర్ పనిచేశారు. పవన్ జనసేన ఏర్పాటు నుంచి సైతం వెన్నంటి నడిచారు. కానీ కెసిఆర్ పిలుపుమేరకు ఆ పార్టీలో చేరారు. ఇప్పుడు ఆయన పొలిటికల్ జంక్షన్ లో నిలబడ్డారు.అయితే తాజాగా ఒక ప్రచారం జోరుగా సాగుతోంది. తోట చంద్రశేఖర్ జనసేన లో చేరతారని ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా జనసేన నేతలతో ఆయన చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కానీ అధికారికంగా ఆ విషయాలు బయటకు రావడం లేదు. కానీ ఆయన చిరంజీవితో పాటు పవన్ ను కలుసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. చిరంజీవికి పద్మవిభూషణ్ ప్రకటించడంతో మర్యాదపూర్వకంగా కలిశానని చంద్రశేఖర్ చెబుతున్నారు. కానీ ఆయన మచిలీపట్నం ఎంపీ బాలశౌరి తో కలిసి ఈనెల నాలుగున జనసేనలో చేరతారని బలంగా టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మచిలీపట్నం ఎంపీ స్థానాన్ని బాలశౌరికి పవన్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది.తోట చంద్రశేఖర్ ప్రజారాజ్యం పార్టీలో సైతం పోటీ చేశారు. గత ఎన్నికల్లో జనసేన తరుపున



సైతం బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో సైతం పోటీ చేయాలని భావిస్తున్నారు. ఆయన జనసేనలో చేరితే గుంటూరు వెస్ట్ సీటు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. తోట చంద్రశేఖర్‌తో పాటు ఏపీలో బిఆర్ఎస్ ఏదో అద్భుతాలు చేసేస్తుందని ఆశించి భంగపడిన రావెల కిశోర్‌బాబు రెండు రోజుల క్రితం వైసీపీ గూటికి చేరిపోయారు. తోట చంద్రశేఖర్‌తో పోలిస్తే రావెల కిశోర్‌బాబు కనీసం చట్టసభలో అడుగు పెట్టే అవకాశమైనా లభించింది. ఓసారి మంత్రిగా కూడా పనిచేశారు. పలు పార్టీలు మారినా పలితం లేకపోవడంతో చివరకు వైసీపీలో తేలారు.మహారాష్ట్ర కేడర్ ఐఏఎస్‌గా 23 ఏళ్లపాటు పనిచేసిన చంద్రశేఖర్ ఆ పదవికి రాజీనామా చేసి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. అప్పటికే స్థిరాస్తి వ్యాపారాల్లో సత్తా చాటుకున్న తోట చంద్రశేఖర్ 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు.2014లో వైసీపీ అభ్యర్థిగా ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండోసారి పరాజయం పాలయ్యారు. 2019లో జనసేన పార్టీ తరఫున గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా విజయం దక్కలేదు. ముచ్చటగా మూడు సార్లు మూడు పార్టీల నుంచి పోటీ చేసినా ఆయనకు అదృష్టం కలిసి రాలేదు. ఈ నేపథ్యంలో నాలుగోసారి పోటీకి రెడీ అవుతున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఈ నెల 4న పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది.2019 ఎన్నికల్లో ఇక్కడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మద్దాలి గిరి గెలుపొందారు. ఎన్నికల అనంతరం వైసీపీలోకి ఫిరాయించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ టిడిపి,జనసేన కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తోట చంద్రశేఖర్ భావిస్తున్నారు. అయితే పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. అన్ని కుదిరితే బాలశౌరితో పాటు చంద్రశేఖర్ సైతం జనసేనలో చేరడం ఖాయంగా తేలుతోంది.2019 ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండిపోయిన తోట చంద్రశేఖర్, రావెల కిశోర్‌లు అనూహ్యంగా ఏపీ బిఆర్ఎస్ బాధ్యతలు చేపట్టారు. పార్టీ కార్యక్రమాల కోసం గుంటూరులో ఏకంగా పార్టీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఏపీ రాష్ట్ర శాఖను ఆర్భాటంగా ప్రకటించినా ఆ తర్వాత మాత్రం దాని అచూకీ లేకుండా పోయింది. ఒక్కటంటే ఒక్కటి కూడా సమావేశాన్ని బిఆర్ఎస్ ఏపీలో నిర్వహించ లేకపోయింది. ఒకటి రెండు సార్లు ప్రెస్‌మీట్లు తప్ప బిఆర్ఎస్ తరపున ఏపీలో చెప్పుకోదగిన కార్యక్రమాలు ఏమి నిర్వహించలేదు.తెలంగాణ ఎన్నికలకు కొద్ది నెలల ముందు వరకు బిఆర్ఎస్ పేరుతో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, సోలాపూర్ వంటి ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించారు. పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణకు పొరుగూనే ఉన్న ఏపీలో మాత్రం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదు. విశాఖలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ రాష్ట్ర శాఖ ఏర్పాటు నుంచి చెబుతూ వచ్చినా అది మాటలకే పరిమితం అయ్యింది.ఏపీ రాజకీయాల్లో వేలు పెట్టడం ఎందుకని కేసీఆర్ భావించారో, ఏపీలో ఉన్న నాయకులు ఆసక్తి చూపించలేదో కాని ఏపీ బిఆర్ఎస్ మాత్రం ఎలా వచ్చిందో అలాగే నిష్క్రమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టిన కేసీఆర్ ఏపీని సీరియస్‌గా తీసుకునే అవకాశాలు లేవు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ఏపీలో బిఆర్ఎస్ బాధ్యతలు భుజానికి ఎత్తుకునే నాయకులు కూడా ఉండకపోవచ్చు.

## తాహసిల్దార్ కు నివాళు లర్పించిన నేతలు, అధికారులు

విశాఖపట్నం,విశాఖలో దారుణ హత్యకు గురైన తాసిల్దార్ రమణయ్య పార్థేవ దేహాన్ని మార్చురీలో పలువురు అధికార విపక్ష రాజకీయ నాయకులు చూసి నివాళులు అర్పించారు. వైసిపి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసు టిడిపి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో పాటుగా పలువురు రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ మార్చురీకి వచ్చి అక్కడే ఉన్న తాసిల్దార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు

## అరసవిల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు

- ఈ నెల 16న రథసప్తమి
- భక్తులకు ఏ ఇబ్బంది రానియ్యవద్దు
- లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం
- సూర్య జయంతిన అరసవల్లిలో ఏర్పాట్లు
- రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశం
- రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాద రావు

శ్రీకాకులం,భక్తులకు ఏ ఇబ్బంది రానివ్వకుండా అరసవల్లి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లూ పకడ్బంధీగా చేయాలని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. ఈ నెల 16వ తేదీన జరగనున్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి వేడుక ఆహ్వాన పత్రికను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వేడుకలు నిర్వహించాలని ఆదేశించారు. దేశం నలు మూలల నుంచి రథసప్తమికి ఇక్కడికి వస్తారని,వారికి ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని సంబంధిత ఆలయ అధికారులకు సూచించారు

## అడవి పంది ని చంపిన పెద్దపులి

గోపాలపురం,తూర్పు పశ్చిమగోదావరి జిల్లా మెట్ట ప్రాంతాల లో తిరుగుతూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి తాజాగా గోపాల పురం మండలం కరిచర్ల గూడెం గ్రామ సమీపంలో ఉన్న మాతంగం మెట్ట ఫారెస్ట్ వద్ద ప్రత్యక్షమైంది... ఉన్న ఇంటి వద్ద ఉన్న కుక్కలను వేటాడేందుకు పెద్దపులి వచ్చింది.. అయితే ఆ సమయంలో కుక్కలు మొరగడంతో, ఆ ఇంటిలో అద్దె కు ఉంటున్న బీహార్ కు చెందిన మహిళ బయటకు వచ్చి చూడగా పెద్దపులి కుక్కల వద్ద కనిపించింది.. దీంతో ఆమె కేకలు వేస్తూ సమీపంలో ఉన్న ఇంటి యజమానికి సమాచారం అందించడంతో వారు పరుగు పరుగున అక్కడికి చేరుకొని పెద్దపులి వెన్నుతిరిగి వెళ్లడం గమనించారు... ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు పోలీసులకు తెలియజేయడంతో వారు హుటా హుటిన అక్కడికి చేరుకొని సమీపంలోనే ఫారెస్ట్ తో పాటు కరిచర్లగూడెం నందిగూడెం కరగపాడు తదితర గ్రామాల్లో ఉన్న అటవీలలో సోదాలు చేస్తున్నారు...కారణం లేకుండా తొలగించారు

## వైకాపా మండల కన్వీనర్ అవేదన

ఆలూరు,ఆలూరు లో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ వీరేష్ ఆవేదన వ్యక్తం చేసారు. ఏ కారణం లేకుండా నన్ను మండల కన్వీనర్ నుంచి తొలగించారు. కారణం చెప్పాలని అన్నారు.ఆలూరు ఇంచార్జ్ విరుపాక్షి పెత్తందారు ముసుగులో ఉన్నారు కాబట్టే నన్ను ఒక దళితులని తొలగించారని ఆందోళన వ్యక్తం చేసారు.

# రైల్వే జోన్...వ్యవహారం... తప్పెవరిది...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 3, విశాఖ రైల్వే జోన్ జాప్యంపై కేంద్రరాష్ట్రాల ప్రభుత్వాలు చెరో మాట చెబుతున్నాయి. రైల్వే జోన్ లేట్ అవడానికి కారణం రాష్ట్రప్రభుత్వమని అటు కేంద్రం చెబుతోంది. రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వకపోవడం వల్లే జోన్ ఆలస్యం అవుతుందని పార్లమెంట్ సాక్షిగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టం చేశారు. దీంతో కేంద్రప్రభుత్వం తీరుతోనే రైల్వే జోన్ ఆలస్యమవుతోందని రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ ఇచ్చింది. భూమి ఇచ్చేందుకు తాము రెడీగా ఉన్నామని విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున వెల్లడించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. క్లియర్ లైటిల్‌తో 52.22 ఎకరాల భూమి సిద్ధంగా రెడీగా ఉందన్నారు. రైల్వే శాఖకు లేఖ రాస్తే అటువైపు స్పందన రాలేదని కలెక్టర్ తెలిపారు. రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం ఎప్పుడు ముందుకు వస్తే అప్పుడు భూమిని అప్పగిస్తామని కలెక్టర్ మల్లికార్జున స్పష్టం చేశారు.అయితే వీరిద్దరి ప్రకటనల్లో ఏది నిజమనేదానిపై గందరగోళం నెలకొంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనేది ఎప్పటి నుంచో రాష్ట్రం నుంచి డిమాండ్ ఉంది. అయితే ఏపీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2014కు ముందు అప్పటి కేంద్రప్రభుత్వం విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై హామీ ఇచ్చింది. కానీ 2014 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా విజయం సాధించి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయింది. అయితే అప్పటి నుంచి రైల్వే జోన్‌పై ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదు. 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది. బీజేపీ, టీడీపీ పొత్తు ఉండటం వల్ల రైల్వే జోన్‌పై కాస్త ముందుకు సాగినట్లు అనిపించింది. కానీ 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవడంతో అప్పటి నుంచి అసలు ఆ వూసే లేదు. ఏపీ ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తిన ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం వల్లే రైల్వే జోన్ ఆలస్యమని కేంద్ర రైల్వే శాఖ చెబుతూ వచ్చింది. తాజాగా జరిగిన పార్లమెంట్ సమావేశాల్లోనూ అదే మాట చెప్పింది. అయితే కేంద్రం తీరు వల్లే రైల్వే జోన్ ఏర్పాటులో జాప్యం జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.అయితే రైల్వే జోన్ ఏర్పాటు ఆలస్యానికి కారణాలు ఏమయి ఉంటాయి. రాష్ట్రం నుంచి కేంద్రానికి అన్ని సహాయ సహకారాలు అందుతున్నాయి. జీఎస్టీ విషయంలోనూ ఎలాంటి పంచాయితీలు లేవు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించలేదనే విమర్శలు ఉన్నాయి. అయితే వాటిని పరిష్కరించమని విజ్ఞప్తి చేస్తున్నారే తప్ప కేంద్రంపై ఎలాంటి ఒత్తిడి చేయడంలేదు. పైగా కేంద్రంలో అవసరమైన ప్రతీసారి రాష్ట్రప్రభుత్వం అండగా నిలిచింది. అలాగే రాష్ట్రానికి నిధులు విషయంలో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఎప్పటికప్పుడు కేంద్రం విడుదల చేస్తూనే ఉంది. కానీ రైల్వే జోన్ విషయంలో మాత్రం ఎందుకు వెనకాడుతున్నారనేది మాత్రం వంద టన్నుల ప్రశ్నగా మారింది. కేవలం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే జోన్ ప్రకటన చేయడం వల్లే బీజేపీ ప్రభుత్వం వెనకాడుతుందా అంటే అవుననే అనుమానాలు కలుగుతున్నాయి. రైల్వే జోన్ ఏర్పాటు చేస్తే ఆ పేరు కాంగ్రెస్ వెళుతుందనేది బీజేపీ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇందుచేతనే రైల్వే జోన్ ఏర్పాటు విషయంలో జాప్యం చేస్తోందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే జోన్ ఏర్పాటుపై తాకే తాటిపైకి వచ్చి వెంటనే ఆవైపు పనులు ప్రారంభిస్తే బాగుంటుందని ఏపీ ప్రజలు కోరుతున్నారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో రైల్వే జోన్ పై ఏలాంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాలి.క్లియర్ టైటిల్‌తో 52.22 ఎకరాల భూమి సిద్ధంగా ఉంది.
రైల్వే శాఖకు లేఖ రాస్తే అటువైపు నుంచి స్పందన రాలేదు.
వారు ఎప్పుడొస్తే అప్పుడు భూమిని అప్పగిస్తాం.

# పాదయాత్రల రాజకీయం

గుంటూరు, ఫిబ్రవరి 3,గుంటూరు జిల్లాలో పాదయాత్రల రాజకీయం! టీడీపీ బలంగా వున్న చోట జనసేన? జనసేన బలంగా వున్న చోట్ల టీడీపీ? పాదయాత్రలతో తమతమ సత్తాను చాటేందుకు తాపత్రయ పడుతున్నాయి. సత్తెనపల్లి- గుంటూరు వెస్ట్- తెనాలి? ఎటుచూసినా పాదయాత్రలే పాదయాత్రలు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమరపూడిలో మహా పాదయాత్ర పేరుతో హంగామా చేసింది జనసేన. కొమెరపూడి ఆంజనేయుడి గుడిలో, ఎర్రగుంటపాడు నాగేంద్ర స్వామి గుడిలో పూజలు చేశారు జనసేన నేతలు. ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నంలో భాగమేనంటూ జనసేన సమన్వయకర్తలు చెప్పినప్పటికీ.. ఇది కచ్చితంగా బల ప్రదర్శనే అంటోంది అవతలిపార్టీ.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కూడా జనంతో జనసేన పేరుతో పాదయాత్ర చేశారు జనసేన నేత బోనబోయిన శ్రీనివాస్ యాదవ్. అటు.. ఏపీ వ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో టీడీపీ-జనసేన నేతల పాదయాత్రలు కొనసాగుతున్నాయి. మరోవైపు తెనాలి టికెట్ విషయంలో టీడీపీ, జనసేన మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. తెనాలి టికెట్ జనసేన నేత నాదెండ్ల మనోహర్‌కి ఇయిస్తారన్న ప్రచారం నేపథ్యంలో పాదయాత్ర చేశారు టీడీపీ నేత ఆలపాటి రాజా. అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అంటూనేఒత్తిడి పెంచేలా స్కెచ్ వేస్తున్నారు. ఇలా?టీడీపీ-జనసేన మధ్య సమన్వయం ఉందంటూనే విడివిడిగా పాదయాత్రలు చేయడం ఆసక్తికరంగా మారింది.అనంతపురం జిల్లాలో ఐతే టీడీపీ నేతల మధ్యే టికెట్ల చిచ్చు రాజుకుంది. కాల్వ శ్రీనివాసులుకు అనంతపురం ఎంపీ టికెట్ ఇస్తారని ప్రచారం జరగడంతో.. ఆయన వర్గం గుర్రుగా ఉంది. డి. హీరేహాల్ మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు కాల్వ శ్రీనివాసులు. రాయదుర్గం వదిలి ఎక్కడికీ తేల్చేశారు. కాల్వ తీరుతో అధినేతకు ఇరకాటం తప్పేలా లేదు. సరిగ్గా ఇక్కడే కొత్త లాజిక్‌తో ముందుకొచ్చింది జేసీ వర్గం. ఒకవేళ రాయదుర్గం టికెట్ కాల్వ శ్రీనివాసులుకు ఇవ్వని పక్షంలో తన వారసుడు దీపక్ రెడ్డికి ఛాన్స్ ఇవ్వాలన్నది జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రపోజల్. కానీ.. దీపక్‌రెడ్డి విషయంలో సుముఖంగా లేమంటూ ఇప్పటికే అధిష్టానం నుంచి సంకేతాలొచ్చాయి.అనంతపురం జిల్లాలో సింగనమల సెగ్మెంట్‌లో పరిస్థితి ఇంకా విభిన్నం. ఇక్కడ అసమ్మతి పోరును ఎదుర్కోవడం వైసీపీ వంతయింది. శింగనమల ఇన్‌చార్జ్‌గా వీరాంజనేయులు నియామకాన్ని మార్చాల్సిందే అంటూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు స్థానిక వైసీపీ అసమ్మతి నేతలు. ఎవరికిపడితే వారికి టికెట్ ఇస్తే సహకరించేదే లేదు అంటూ అడ్డం తిరిగిన సింగనమల అసమ్మతి నేతలపై వైసీపీ అధిష్టానం ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి. కొందరు పాదయాత్రలతో, మరికొందరు ప్రత్యేక సమావేశాలతో ఇలా.. అభ్యర్థుల ఎంపిక అనే ఎపిసోడ్‌తో అన్ని పార్టీల్లోనూ అగ్గిరాజుకుంది.

## ఏపీలో బీజేపీ ఒంటరి పోరేనా

తిరుపతి, ఫిబ్రవరి 3, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేనతో బీజేపీకి పొత్తు ఉంటుందా? లేదా?. ఇదే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోన్న ప్రశ్న. ఎందుకంటే, బీజేపీకి జనసేన మిత్రపక్షం. కానీ, తెలుగుదేశంతో జత కట్టారు పవన్ కల్యాణ్. టీడీపీతో కలిసే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు కూడా. అయితే, టీడీపీ-జనసేనతో బీజేపీ కలిసి వెళ్తుందా లేదా? అనేది మిస్టరీగా మారింది. ఏపీ బీజేపీ అడుగులు చూస్తుంటే? ఒంటరి పోరుకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. జనసేన తమ మిత్రపక్షం అంటూనే? ఒక్కసారిగా దూకుడు పెంచేశారు కమలం నేతలు. పొత్తుల ప్రస్తావన లేకుండానే ప్రచారాన్ని షురూ చేసేవారు. అంతేకాదు, పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా గురువారం ఒక్కరోజే 25 కార్యాలయాలను ఓపెన్ చేశారు. ఇవాళ, ప్రచార రథాలను సైతం ప్రారంభించబోతోంది ఏపీ బీజేపీ.పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా ప్రచారం మొదలుపెట్టింది బీజేపీ. అందుకోసం ఏకంగా కార్ వ్యాన్‌లనే రెడీ చేసింది. బీజేపీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా సినీ నటులతో ప్రచారం చేయించబోతోంది. బీజేపీకీ 'రాష్ట్రంలో ఒక్క అవకాశం ? కేంద్రంలో మరో విడత' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం షురూ చేసింది. మరోవైపు పార్టీ అభ్యర్థుల ఎంపిక పైన కసరత్తు ప్రారంభించింది. ఫిబ్రవరి 4వ తేదీ తర్వాత పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జెపీ నడ్డా రాష్ట్రంలో పర్యటించే అవకాశం ఉంది. 9,10,11 తేదీల్లో పల్లెలు పోదాం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లనున్నారు ఏపీ బీజేపీ నేతలు.175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ సీట్లకు అభ్యర్థుల కోసం ఇప్పటికే సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టింది బీజేపీ. పొత్తులతో సంబంధం లేకుండా అభ్యర్థులను సిద్ధం చేయాలన్న అధిష్టానం ఆదేశాలతో ప్రతి లోక్‌సభ సెగ్మెంట్‌కు ముగ్గురు సభ్యులతో కమిటీ వేసింది.

# అర్థం కాని జగన్ వ్యూహం

విజయవాడ, ఫిబ్రవరి 3, వైసీపీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడుతున్నారు. ఈ జాబితాలో కొందరు తాజా మాజీ మంత్రులు సైతం ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఒకవైపు అభ్యర్థులను మార్చుతూనే.. పార్టీ బాధ్యులను సైతం జగన్ మార్చడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణ, గుంటూరు బాధ్యులను తప్పించడం విశేషం. గుంటూరు రీజనల్ కోఆర్డినేటర్ గా ఉన్న ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, కృష్ణా జిల్లా కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ లను జగన్ తప్పించారు. ఆ బాధ్యతలను విజయసాయిరెడ్డికి అప్పగించారు. అయితే ఆ రెండు జిల్లాల్లో ఇప్పటికే కీలక ప్రజాప్రతినిధులు వైసీపీని వీడారు. అయినా సరే జగన్ లెక్కచేయకుండా పార్టీలో సైతం మార్పులు చేస్తుండడం సొంత పార్టీ నేతలకు సైతం అర్థం కావడం లేదు.అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ జగన్ కు అత్యంత ఆప్తులు. పార్టీ ఆవిర్భావం నుంచి ఈ ఇద్దరు నేతలు జగన్ వెంట నడిచారు. 2014లో అయోధ్య రామిరెడ్డి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయనకు రాజ్యసభ పదవిలో జగన్ కూర్చోబెట్టారు. గత ఎన్నికల్లో చిలకలూరిపేట టికెట్ ను మర్రి రాజశేఖర్ కు కాకుండా.. అప్పుడే పార్టీలో చేరిన విడదల రజనీకి ఇచ్చారు. ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని రాజశేఖర్ కు హామీ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజశేఖర్ పేరు చాలాసార్లు వినిపించింది. కానీ గత ఏడాది అవకాశం ఇచ్చారు. కానీ రాజశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఆశించారు. కానీ జగన్ మొండి చేయి చూపారు. అయితే ఈ ఇద్దరు నేతలు రీజనల్ కోఆర్డినేటర్లుగా బాగానే పని చేస్తున్నారు. కానీ జగన్ సంతృప్తి చెందలేదు. వీరిని పదవుల నుంచి తొలగించారు.అయితే వీరిని పదవి నుంచి తొలగింపు వెనుక చాలా రకాల రాజకీయ కారణాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అయోధ్యరామిరెడ్డికి సోదరుడు. మంగళగిరి టిక్కెట్టు ఇవ్వనని జగన్ తేల్చి చెప్పడంతో రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే సోదరుడు పార్టీ నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడంలో అయోధ్య రామిరెడ్డి ఫెయిల్ అయ్యారని జగన్ భావిస్తున్నారు. మరోవైపు అయోధ్య రామిరెడ్డి సొంత బావమరిది, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి టిక్కెట్ ఇచ్చిన పోటీ చేయనని తేల్చి చెప్పారు. దీంతో అయోధ్య రామిరెడ్డి పై జగన్ అసంతృప్తిగా ఉన్నారు. మరోవైపు మర్రి రాజశేఖర్ సైతం పార్టీకి రాజీనామా చేసిన ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలతో సన్నిహితంగా మెలుగుతున్నారు. ఇది జగన్ కు మింగుడు పడడం లేదు. రాజశేఖర్ సైతం పార్టీని వీడుతారని టాక్ నడుస్తోంది. అందుకే రాజశేఖర్ పై వేటు వేసినట్లు తెలుస్తోంది.ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వైసీపీకి నష్టం తప్పదని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అమరావతి రాజధాని ప్రభావం అధికంగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి. దీనికి ప్రజా వ్యతిరేకత తోడైతే.. వైసీపీకి కష్టమని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు జగన్ మార్పుల ప్రయోగం చేస్తుండడంతో.. నేతలు ఒక్కొక్కరు పార్టీని వీడుతున్నారు. ఈ క్రమంలో జగన్ వ్యవహార శైలి సొంత పార్టీ నేతలకు మింగుడు పడడం లేదు. ఇలానే దూకుడుగా ముందుకు పోతే.. చాలామంది వైసీపీ నేతలు బయటకు వెళ్తారని టాక్ నడుస్తోంది. మరోవైపు టిడిపి, జనసేన కూటమి ఈ రెండు జిల్లాల్లో పట్టు బిగిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో చాలామంది వైసిపి నేతలు బెంబేలెత్తిపోతున్నారు. కొందరు ఆశావహులు సైతం వెనక్కి తగ్గుతున్నట్లు టాక్ నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్ చేజేతులా వైసీపీ నేతలను దూరం చేసుకోవడం విమర్శలకు తావిస్తోంది.

## హైదరాబాద్ బయలుదేరిన మల్లు నందిని

ఖమ్మం,భారీ కాన్వాయ్ తో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా ధరఖాస్తు సమర్పించడానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని హైదరాబాద్ బయలుదేరారు. అంతకు మందు ఆమె ఖమ్మం నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత భారీ ర్యాలీగా బయలుదేరారు.

## అతివేగం అత్యంత ప్రమాదకరం....

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ .ఇస్మాయిల్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03 - నంద్యాల జిల్లా ఎస్పీ కె . రఘువీర్ రెడ్డి గారి ఆదేశాలమేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారు మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోటర్ సైకిల్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు . మోటార్ సైకిల్ పై అతివేగంగా ప్రయాణించరాదని తద్వారా మీకు ప్రమాదం జరగడమే కాకుండా ఎదుటివారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు . వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు .ఈ ర్యాలీని నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ ఇస్మాయిల్ , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ జండా ఊపి ప్రారంభించారు . ఈ అవగాహన ర్యాలీ నంద్యాల ఐటిసి సెంటర్ నుండి ప్రారంభమై వై.జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, శ్రీనివాస్ సెంటర్ మీదుగా టెక్కే మార్కెట్ యార్డు వరకు ఈ ర్యాలీ నిర్వహించారు . ఇందులో సుమారు వందమంది వరకు ఔత్సాహికులు నంద్యాల పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ఈ ర్యాలీని నిర్వహించారు .

## చిరు వ్యాపారులు మున్సిపాలిటీకి కట్టే రుసుము రద్దు : ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03 - నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇక నుంచి చిరు వ్యాపారులు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారు మున్సిపాల్టీకి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గృహంలో కలిసి మున్సిపల్ కౌన్సిల్ నందు చిరు వ్యాపారులకు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేయాలని కౌన్సిలర్లు కోరగా ఛైర్ పర్సన్ మాబున్నిసా ఆమోదించారు. ఈ విషయం తెలుసుకున్న చిరు వ్యాపారుల సంఘం నాయకులు . సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకుమల్ల రహీం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ గడువు



ఫిబ్రవరి 28----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03 - ఫిబ్రవరి 28 లోగా ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వర్తక వాణిజ్య సముదాయాల్లోని దుకాణాలకు 2024-25వ ఆర్థిక సంవత్సరానికి గాను ట్రేడ్ లైసెన్స్ డిమాండ్ జనరేట్ చేసి నట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అన్ని కిరాణ, ప్రైవేట్ ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, హోటళ్లు, బార్ లు, షాపింగ్ మాల్స్, బేకరి, సినిమా థియేటర్లు ఇతర దుకాణాలు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 28వ తేదీలోపు ట్రేడ్ ఫీజు చెల్లించి తమ ట్రేడ్ లైసెన్సు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.

## జర్నలిస్టులకు సమాజం రుణపడి ఉంటుంది...

**- ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి..**
**- ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ..**
**ఆవిష్కరించిన డాక్టర్ చంద్రశేఖర్**
**జర్నలిస్టుల కు అండగా ఉంటాం.**
**పెరుగు విజయవర్ధన్ రెడ్డి.**



విభారె న్యూస్ ఫిబ్రవరి 03 కర్నూలు..సవాళ్ళు, ప్రతి సవాళ్ళతో కూడిన వృత్తి అయిన జర్నలిజం వృత్తిని ఎన్నుకోవడమే సాహసోపేత మైన నిర్ణయమని, సమాజం జర్నలిస్టులకు రుణపడి ఉంటుందని ఏసీబీ డిఎస్పీ వెంకటాద్రి అన్నారు.స్థానిక ఏ.క్యాంప్ లోని కర్నూలు హార్ట్ ఫౌండేషన్ భవనంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా నాయకులు బసప్ప అధ్యక్షత న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు, కర్నూలు హార్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్,ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి గీతాంజలి, కళాంజలి నర్సింగ్ కళాశాల ల అధినేత పెరుగు విజయ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ సమాజ బాగులో మీడియా పాత్ర కీలకం అనీ, జర్నలిస్టులకు తన వంతుగా ఉచిత వైద్య సేవలు అందిస్తు ఉన్నామన్నారు. జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని జర్నలిస్టులకు అండగా ఉంటామన్నారు. పెరుగు విజయ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్ట నష్టాలలో ఉండే ప్రజలకు అండగా ఉండే జర్నలిస్టు లకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు .ఏపీడబ్ల్యూజేఎఫ్ సంఘానికి ,జర్నలిస్టుల అభివృద్ధికి తమ తోడ్పాటును అందిస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డి.హుస్సేన్, నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్,కర్నూలు జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మరింత అభివృద్ధి చెందేలా జర్నలిస్టుల సమస్యలను పరిస్కారం చేసేలా జర్నలిస్టులు అందరూ కలిసికట్టుగా సంఘాన్ని జర్నలిస్టుల ఉన్నతిని పెంచుకునేల ప్రతి జర్నలిస్ట్ ఉండాలని కోరారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి డైరీ మార్గదర్శకంగా ఉంటుందని అందులో భాగంగానే ప్రతి ఏడాది మీడియా డైరీ ని జర్నలిస్టుల కోసం అందిస్తున్నమాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రమేష్, నంద్యాల జిల్లా కోకన్వీనర్ శివకుమార్,జగన్,ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ఉపాధ్యక్షుడు విద్య సాగర్, నాయకులు వెంకటేష్, నాగరాజు,సుజాత,బ్రహ్మయ్య, వి.రవిబాబు,మెట్రో టివి స్టాఫ్ రిపోర్టర్ మధు,మౌలాలి ,జర్నలిస్టులు రామకృష్ణ, మధు,శ్రీనాథ్ రెడ్డి,రవి,దామోదర్, మురళి,కిషోర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైంది...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జనవరి 3 "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం" డోన్ పట్టణంలో 22వ వార్డు నందు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు.వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనను, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి మాట్లాడుతూవైసిపి ప్రభుత్వనికి కౌంట్ డౌన్ మొదలైందని డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధమని జగన్ రెడ్డి, వైసిపి నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా ఓడించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. జగన్ రెడ్డి అహంకారానికి, వైసిపి అరాచక పాలన స్వస్తి పలకడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారని అన్నారు. ఆంధ్రరాష్ట్రన్ని నాశనం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని, గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తచేయలేదని , అదే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చుంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తయేవని అన్నారు.టిడీపి హయాములో ఉచితంగా దొరికే ఇసుక ఇపుడు సామాన్యునికి అందినంత ధరకు చేరిందని అన్నారు. అసమర్థ పాలన వలన అప్పులు పెరిగి ,వాటికి వడ్డీలు భారీగా పెరిగి ఆ భారం ప్రజలపై పడుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నారని అన్నారు.వార్డు నాయకులు:పట్టణ కమిటీ నాయకులు ఉ డుములపాడు నాగేంద్ర, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, దస్తగిరి, షేక్షావలి.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ మరియు డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03 జనవరి 31 నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి ఆడుదామా ఆంధ్ర క్రీడా పోటీలు శనివారంతో ముగిసాయని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పద్మావతి నగర్ లోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతి ట్రోఫీలు మెడల్స్, సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆర్డిఓ మల్లికార్జునరెడ్డి, స్కూల్ గేమ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మరియు పీడీలు, సంబంధిత జట్ల శిక్షకులు, మేనేజర్లు, జిల్లా క్రీడాపురాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03 - నంద్యాల పట్టణం 23వ వార్డులో 45.5లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, ఇంచార్జి పార్థసారధితో కలిసి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదల చేసిన 20లక్షలు మరియు మున్సిపల్ సాధారణ నిధుల నుండి 25.5లక్షలతో వార్డులో సీసీ డ్రైన్లు, సీసీ రోడ్లు, కల్వర్టు, పైప్ లైన్ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. మున్సిపల్ డీఈలు మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. జయ భారత్ రెడ్డి ,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రాష్ట్ర దృశకులలడైరెక్టర్సునీత అమృతరాజ్, వార్డు వైసిపి నాయకులు పుల్లయ్య, మహేశ్వరి, ఉశెనమ్మ, టైలర్ శీను ,శిల్పా రమణ, తిక్కన్న, చిన్న నరసింహులు, శివకుమార్ ,కల్లె శేఖర్, మద్దిలేటి గౌడ్, కళ్యాణ్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ను కలిసిన మహానంది ఈవో చంద్రశేఖర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03- నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె. శ్రీనివాసులును శనివారంమహానందిఈవో , కాపు చంద్రశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నంద్యాల కలెక్టరేట్ కార్యా లయంలో ఆయనకు ఈవో స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో పాటు ప్రసాదం, క్యాలెండర్ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనం చేసారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ సిద్ధం.

**- గ్యారేజీ ఇన్చార్జీలతో సమావేశం నిర్వహించిన ప్రజా రవాణా అధికారి టి. శ్రీనివాసులు..**



విభారె న్యూస్ ఫిబ్రవరి 03 శ్రీశైలం..03.01.2024 న కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి టి.శ్రీనివాసులు, వారి కార్యాలయము, కర్నూలు నందు ఉమ్మడి కర్నూలు రీజియన్ కు సంబంధించిన అన్ని డిపోల గ్యారేజీ ఇంచ్చార్జిలతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో గ్యారేజీ ఇంచ్చార్జిలతో టి.శ్రీనివాసులు మాట్లాడుతూ,నంద్యాల రీజియన్ నందు గల శ్రీశైలం క్షేత్రంలో జరుగు శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు సంబంధించి, ప్రయాణీకుల సౌకర్యార్థం శ్రీశైల క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడపడం గురించి చర్చించడం జరిగినది.

## యల్ కే అద్వానీకి బారత రత్న అవార్డు

### నంద్యాల బిజేపి కార్యాలయంలో సంబరాలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 03 - బారతీయ జనతా పార్టీ మాజీ ఉప ప్రధాని యల్ కే అద్వాని గారికి భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడంతో నంద్యాల భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడం మురళి,గంగాధర్, కాశెట్టి చంద్రశేఖర్ సాయి ఉపేంద్ర నాథ్ రెడ్డి లక్ష్మిరెడ్డి వాసు,, మధు గోపాల్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190